కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 30, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# బీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే పెండింగ్ ప్రాజెక్టులపై చర్చకు రావాలి



- డా.వైఎస్ఆర్ ప్రారంభించిన ప్రాజెక్టులపై తీవ్ర నిర్లక్ష్యం
- కాంట్రాక్టుల కోసం కేసీఆర్ కాళ్ళ వద్ద మోకరిల్లిన పాలేరు ఎమ్మెల్యే
- ఎసీపీ గారు మీరు ఎలా వచ్చారో, ఎందుకొచ్చారో తెలుసు..
- పాలేరు ప్రజలారా ప్రజాస్వామ్యాన్ని కాపాడండి..
- పాలేరు బహిరంగ సభలో సీఎల్పీ నేత భట్టి సవాల్
- పీపుల్స్ మార్చ్ కు పెరుగుతున్న క్రేజ్

పాదయాత్ర నుండి కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి

కాంగ్రెస్ హయాంలో ఇందిర, రాజీవ్ సాగర్ ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయితే 10 సంవత్స రాలు కావస్తున్న మిగతా 20శాతం పనులు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదు. 1500 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్టు పూర్తయి నాలుగు లక్షల ఎకరాల కు సాగునీరు అందేది. కానీ ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో 25 వేల కోట్ల రూపాయలకు పెంచి పది సంవత్సరాలు కావస్తున్న ఒక్క ఎకరానికి కూడా చుక్క నీరు ఇవ్వని బిఆర్ఎస్ వైఫల్యంపై చర్చకు నేను సిద్ధం. ఈ అంశం పై మాట్లాడడానికి దమ్ము, ధైర్యం ఉంటే బిఆర్ఎస్ పాలకులు చర్చకు రావాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. మిగతా 2లో..



# మోడీ పాలనలో దేశ ప్రతిష్ట దిగజారింది

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

నరేంద్ర మోడీ అధికారం చేపట్టాక 2014 నుంచి 2023 వరకు జాతీయంగా అంతర్జాతీయంగా బిజెపి అను సరించిన రాజకీయ విధానాల వలన దేశ ప్రతిష్ట రోజు రోజుకు దిగజారి పోయిందని సిపిఎం ఖమ్మం జిల్లా కార్య దర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని వరం గల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో గురువారం సిపిఎం ఖమ్మం రూరల్ మండల స్థాయి శిక్షణ తరగతులు మొదటి రోజు ప్రారంభమయ్యాయి. ఈ క్లాసుల్లో నున్నా అంతర్జాతీయ,జాతీయ,వర్ధమాన రాజకీయాలపై క్లాస్ ను బోధించారు. ఈ క్లాసులకు ప్రిన్సిపల్ గా ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ గతవారం అమెరికా పర్యటన కు వెళ్లిన మోడీని అక్కడ విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు పచ్చి అబద్ధాలు ఆడి దేశ ప్రతిష్టను దిగజార్చాడని విమర్శించారు. బిజెపి అధికారం చేపట్టాక మిగతా 2లో..



# పరిమళించిన మానవత్వం

- అనాథను ఆదుకున్న ఇర్రి నరేష్ కుమార్
- పలువురి ప్రశంసలు

2వ పేజీలో..

# చరిత్రలో నిలిచేలా జన గర్జన సభ

వనం నాగయ్య, కెరటం న్యూస్

జూలై రెండవ తేదీన ఖమ్మం జిల్లాలో నిర్వ హించనున్న తెలంగాణ జన గర్జన సభను విజ యవంతం చేయాలని మాజీ మంత్రి సంభాని చంద్ర శేఖర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వా ళ్ళ దుర్గా ప్రసాద్ కోరారు. నగర కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో గురు వారం ఖమ్మం నియోజక వర్గ అన్ని డివిజన్ల అధ్యక్షులకు,కార్యకర్తలకు, ప్రస్తుత, మాజీ కార్పొరేటర్లకు రఘునాథ మిగతా 2లో..



- మాజీ మంత్రి సంభాని చంద్ర శేఖర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- ఒకటో తేదీన ఖమ్మం నగరం చేరుకోనున్న భట్టి విక్రమార్క పాదయాత్ర
- 50 నుండి 60 వేల మందికి తగ్గకుండా జన సమీకరణ
- జన నేతకు పుల వర్షంతో ఘనంగా స్వాగతం
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్
- రెండున భారీగా భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభ
- తెలంగాణ జన గర్జన ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జిగా విచ్చేసిన భాను ప్రకాష్ రెడ్డి

# బీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే పెండింగ్ ప్రాజెక్టులపై చర్చకు రావాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఖమ్మం జిల్లాలో ఉన్న ఇందిర, రాజీవ్ సాగర్ మాత్రమే కాదు ఆదిలాబాద్ లో ఉన్న కొమరం భీం, ఆదిలాబాద్ లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మాణం చేసిన 63 చెరువుల నుంచి పంట పొలాలకు సాగునీరు వెళ్లడానికి కాలువలు తవ్వకుండా దున్నపోతుల్లాగా చూస్తున్నారా? అని ప్రశ్నించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర గురువారం పాలేరు నియోజకవర్గం నుండి ప్రారంభం అయింది. ఈ సందర్భంగా జరిగిన సభలో అయన మాట్లాడుతూ.. ప్రాణహితను చంపేసి కాళేశ్వరం ప్రాజెక్టు తీసుకొచ్చి ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా? అని ధ్వజమెత్తారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి జలయజ్ఞంలో ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న బిఆర్ఎస్ సర్కారు కు తగిన గుణపాఠం చెపుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గిరిజనులకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం వారిని అడవి నుంచి ఖాళీ చేయించే కుట్ర చేస్తోందని ఆరోపించారు. సింగరేణి బొగ్గు బావులను ప్రైవేటు వ్యక్తులకు అమ్మకానికి పెట్టారు. 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ లక్ష్యాలు నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్ హయాంలో వేసిన రోడ్ల మధ్యన డివైడర్లు కట్టి, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి, కలర్లు వేస్తే అభివృద్ధి అవుతుందా? అని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధి అంటే నాగార్జున్ సాగర్ లాంటి ప్రాజెక్టులు కట్టాలి స్పాంజ్ ఐరన్ కంపెనీలు తీసుకురావాలి. సింగరేణి సంస్థ ద్వారా లక్షల మందికి ఉపాధి కల్పించాలి కొత్త పవర్ ప్రాజెక్టు సంస్థలు తీసుకురావాలి. ఇండ్లు లేనివారికి ఇండ్లు, కొలువులు, విద్య, వైద్యం, ఉద్యోగాలు లేని యువతకు స్వయం ఉపాధి ద్వారా రుణాలు ఇచ్చి వారి జీవన ప్రమాణాలు పెంచడం నిజమైన అభివృద్ధి అన్నారు. ఖమ్మం జిల్లాకు బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏంటి? 10 ఏండ్ల పరిపాలనలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేశారా? కొత్త పరిశ్రమ తీసుకువచ్చారా? కొత్తగా కొలువులు ఇచ్చారా? బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదు గుండు సున్నా అని ఎద్దేవా చేశారు.

**కాంట్రాక్టుల కోసం కేసీఆర్ కాళ్ల వద్ద మోకరిల్లిన పాలేరు ఎమ్మెల్యే..:** పాలేరు నియోజకవర్గ ప్రజల ఓట్లను కాంట్రాక్టుల కోసం కేసీఆర్ వద్ద అమ్మేసిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి గురించి మాట్లాడాలంటే సిగ్గుగా ఉందని బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళితే మొగోడిలాగా ఉండేదన్నారు. గతంలో పాలేరు నుంచి శాసనసభ్యులుగా గెలిచిన సంభాని చంద్రశేఖర్, రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి లాంటి నేతలు ఏనాడు ప్రజల ఓట్లను కందల ఉపేందర్ రెడ్డి లాగా అమ్ముకోలేదని గుర్తు చేశారు. వారు పాలేరుకు నాగార్జునసాగర్ జలాలు తీసుకొచ్చేలా చేశారు. ఇండ్లు లేని పేదలకు ఇల్లు ఇప్పించారు. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారు. పాలేరు ప్రజలు తలెత్తుకొనే విధంగా పనిచేశారు. కానీ, కందాల ఉపేందర్ రెడ్డి కాంట్రాక్టుల కోసం కేసీఆర్ కాళ్ళ వద్ద మోకరిల్లిన ప్రజాస్వామ్య ద్రోహి కందాల ఉపేందర్ రెడ్డి అని ధ్వజమెత్తారు. కందాల ఉపేందర్ రెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలపై కేసులు పెట్టిస్తావా? నాలుగు నెలలు ఆగితే నిన్ను నీ పార్టీని పాలేరు ప్రజలు బంగాళాఖాతంలో పడేస్తారని హెచ్చరించారు. ప్రజలతో రాళ్లు వేయించుకునే దుస్థితి తెచ్చుకున్నందుకు కందాల ఉపేందర్రెడ్డి సిగ్గుపడాల్సింది పోయి అధికారం ఉందని పోలీసులతో కేసులు పెట్టిస్తావా? అని ప్రశ్నించారు. కూసుమంచి పాదయాత్ర వేదిక నుంచి ఏసీపి ని హెచ్చరిస్తున్నా... ఇది ప్రజాస్వామ్య రాష్ట్రం. పోలీస్ రాజ్యం కాదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**ఏసీపీ గారు మీరు ఎలా వచ్చారో, ఎందుకొచ్చారో తెలుసు..:** ఏసిపి గారు మీరు ఎక్కడి నుంచి వచ్చారో తెలుసు. మిమ్మల్ని ఎవరు తీసుకొచ్చారో తెలుసు. మీ ఆస్తులు తెలుసు. మీరు పోలీస్ మాన్యువల్ ప్రకారంగా పనిచేయకుండా సంఘవిద్రోహ శక్తులను అరెస్టు చేసినట్లు అర్ధరాత్రి మండల కాంగ్రెస్ నాయకులు ఇంటికి ఎలా వెళ్తావు. మీలాంటి పోలీసుల గురించి చిట్టా రాస్తున్నాం. కాంగ్రెస్లో అధికారంలోకి రాగానే చట్ట ప్రకారంగా చర్యలు ఉంటాయని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హెచ్చరించారు. పోలీస్ వ్యవస్థ రాజకీయ వ్యవస్థ అయితే ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని మీలాంటి పోలీసుల గురించి ఇటీవల సీఎం కేసీఆర్ కు లేఖ రాశానని అన్నారు. అధికార మదం తలకెక్కితే ఆ మదాన్ని దించడానికి ఆదిలాబాద్ నుంచి కదం తొక్కుతూ ఖమ్మం వరకు వస్తున్నది పీపుల్స్ మార్చ్ అని హితవు పలికారు.

**పాలేరు ప్రజలారా ప్రజాస్వామ్యాన్ని కాపాడండి..:** పాలేరు ప్రజలకు విజ్ఞప్తి.... ప్రజాస్వామ్యాన్ని కాపాడండి. మీ ఓటుకు విలువ ఇచ్చే వారిని ఎన్నుకోండి. మీ ఓటును మీ నమ్మకాన్ని అమ్ముకునే ప్రజాప్రతినిధులను గ్రామాల్లోకి రానివ్వొద్దని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జూలై రెండున ఖమ్మంలో నిర్వహించే జనగర్జన సభకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. ఇదే సభలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరిక ఉంటుంది. ఈ సభను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున ప్రజలు కదలి రావాలని పిలుపునిచ్చారు.

## పరిమళించిన మానవత్వం..

కారేపల్లి, కెరటం న్యూస్

నిరుపేదకు నిత్యవసర సరుకులు దుస్తులు పంపిణీ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఇర్రి నరేష్ కుమార్ కు పలువురు తమ ప్రశంసలు అందజేశారు. నవమాసాలు మోసి, కని, పెంచి పెద్ద చేసిన వారినే పట్టించుకోనివారున్న నేటి రోజుల్లో రోడ్డుపక్కన దీనంగా బతుకుతున్న నిరుపేదకు అండగా నిలిచిన నరేష్ కుమార్ మానవత్వానికి పలువురు ముగ్ధులవుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండల పరిధిలోని గాంధీ నగరం రైల్వే గేట్ సమీపంలో అనాథ అయిన భూక్య రామదాసు రోడ్డు పక్కన కనీస సౌకర్యాలు కూడా లేక జీవితాన్ని గడుపుతున్నాడు. ఈ పరిస్థితుల్లో ఇటు వైపు నుండి ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కు డ్యూటీ కి వెళ్తున్న ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి భూక్యా రామదాసు దీన స్థితిని చుసి చలించిపోయాడు. ఈ క్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇర్రి నరేష్ ఆధ్వర్యంలో రానదాసు కు గురువారం నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, దుస్తులు, ఇంటి పై కప్పు అవసరమైన పట్టాలు పంపిణీ చేశారు. రోడ్డు వెంట అనాథగా బిక్షటన చేసుకుంటున్న రాందాస్ దీనస్థితిని చూసి తాను చలించిపోయి నెలకు సరిపడా వస్తువులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది లక్ష్మయ్య, మున్నిరు, మధు, కార్తీక్, రంజిత్, మోహన్ రావు, రమేషు, రవి సిహెచ్ లక్ష్మయ్య, ఎస్కే మున్నేరు, జి రంజిత్, ఎస్ మోహన్ రావు సెక్యూరిటీ గార్డ్స్ ఎం.రవి డిఇఓ, ఏ.కార్తిక్ అటెండర్ వై మధు అవుట్ సోర్సింగ్ వాచ్మెన్, రమేష్, సెక్యూరిటీ గార్డ్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీ పాలనలో దేశ ప్రతిష్ట దిగజారింది

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని,140 కోట్ల మంది ప్రజల సంపదను తన మిత్రులైన పదిమంది బడా పెట్టుబడిదారులకు మళ్లించడమే పనిగా మోడీ పనిచేస్తున్నాడని విమర్శించారు. రాజకీయాలకు విలువ లేకుండా పోయిందని ప్రజాస్వామ్యంతో ఎన్నికైన ప్రభుత్వాలను డబ్బుతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం హేయమైన చర్య అన్నారు."పార్టీ కార్యక్రమం నిర్మాణం" అనే అంశమును సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గవీడు సరళ బోధించారు. ఈ సందర్భంగా సరళ మాట్లాడుతూ కార్యకర్తలు ఎప్పటికప్పుడు కమ్యూనిస్టు సిద్ధాంతం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆ సిద్ధాంతాన్ని తక్షణమే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జోడించి పనిచేయాలన్నారు.

నిత్యం ప్రజలలో నాలుకల ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్,జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెరుమళ్ళపల్లి మోహన్ రావు, పొన్నెకంటి సంగయ్య,పెండ్యాల సుమతి,యామిని ఉపేందర్,మండల కమిటీ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు,వడ్లమూడి నాగేశ్వరరావు,మేడికొండ నాగేశ్వరరావు, పొన్నం వెంకటరమణ,యర్రా నరసింహారావు,తాటికొండ శ్రీను,భూక్య కృష్ణ, గద్దల జనార్ధన్,వరగాని మోహన్ రావు,భూక్య నాగేశ్వరరావు,చామకూరి రవీందర్,శాఖా కార్యదర్శులు పెంట్యాల నాగేశ్వరరావు, దనియాకుల రామయ్య,గాయత్రి, వల్లూరు సీతారామరెడ్డి, జి.నాగయ్య,వరకుమార్,కారుమంచి గురవయ్య,చామకూరి రత్నం,కృష్ణయ్య,మద్ది వెంకట రెడ్డి, దుండగుల రాంబాబు,నందిగామ నాగరాజు, ఏర్పుల శ్రీనివాసరావు,సూదగాని యల్లయ్య, కర్లపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచేలా జన గర్జన సభ

(మొదటిపేజీ తరువాయి..)

పాలెం మండల నాయకులతో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ..అడవుల్లో వాగులు వంకలు దాటుతూ నిప్పులు కురుస్తున్న ఎండల్లో అకాల వర్షాలు గాలి దుమరాలు వడగాల్పులను అధిగమిస్తు పేరు పేరునా ప్రజల్ని పలకరిస్తూ కన్నీళ్ళతో వచ్చిన వారికి భరోసా కల్పిస్తూ సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మొదలు పెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు దశకు చేరుకుందని అన్నారు. రాహుల్ గాంధీ హాత్ సే హాత్ జోడో యాత్ర ఇచ్చిన స్ఫూర్తితో సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టి విజయవంతంగా ముగించనున్నారని తెలిపారు. ఈ ముగింపు సభ ను కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు అత్యధిక మంది పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...సామాజిక తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజక వర్గంలో పిప్పిరి మండలంలో మార్చ్ నెలలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొదలు పెట్టిన విషయం అందరికి తెలిసిందే అని అన్నారు.సుమారు 110 రోజులు, 1350 కిలోమీటర్లు, 37 రోజులు సాగిన యాత్ర రెండవ తేదీతో ఖమ్మం నియోజక వర్గంలో ప్రవేశిస్తుందని తెలిపారు.నీళ్ళ కోసం, నిధులు కోసం,నియామకాల కోసం, ఆత్మ గౌరవం కోసం తలెత్తుకు జీవించే అవకాశాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు తెలంగాణ లో ఆ లక్ష్యాలు ఎక్కడా నెరవేరలేదని అన్నారు.భూమి కోసం భుక్తి కోసం భానిస సంకెళ్ళ నుంచి విముక్తి కోసం దశాబ్ధాల తరబడి పోరాటాలు చేసి సాధించుకున్న భూమి హక్కును సైతం హరిస్తున్న పాలకుల దమన నీతిని ప్రస్నిచెందుకు అణగారిన అట్టడుగు వర్గాల కు భరోసా కల్పించేందుకు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పేరుతో మహాయజ్ఞానికి నాంది పలికారని అన్నారు. ఈ జన నేతకు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో 50 నుండి 60 వేల మందికి తగ్గకుండా పుల వర్షంతో భారీగా స్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నాయకత్వం హాజరు అవుతారని తెలిపారు. ఖమ్మం నియోజక వర్గ అన్ని డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, రాఘునాథ పాలెం మండల నాయకులు భారీగా జన సమీకరణ చేసి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలం ఏంటో ప్రత్యర్థులకు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్ లు మలిదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లాకావాత్ సైదులు, రెంటల ప్రసాద్, సుధాకర్, అబ్బాస్ బెగ్, గడ్డికొప్పుల ఆనందరావు, బాతుల సుధాకర్, పల్లెబోయిన భారతి చంద్రం, మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, పసుపులేటి దేవేందర్, చోటే బాబా, డివిజన్ అధ్యక్షులు, అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, ఎంపిటిసి లు, సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు



# పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు బహిరంగ సభ, జన గర్జనను జయప్రదం చేయండి

- చింతకాని మండల కాంగ్రెస్, పొంగులేటి అనుచరుల సమన్వయ సమావేశం

**చింతకాని, కెరటం న్యూస్**

మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరియు పొంగులేటి అనుచరుల సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గారి పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో ఏర్పాటు చేసే బహిరంగ సభకు రేపటి భావితరాల ప్రధానమంత్రి రాహుల్ గాంధీ గారు, రాష్ట్ర నాయకులు, ముఖ్య నాయకులు అందరూ విచ్చేయుచున్నారు. కావున భారీగా మండలం నుంచి ప్రజలను తరలించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సభను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కోసం ఎవరు పనిచేసిన పార్టీలో ఎవరు చేరిన అందరూ ఐక్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ గెలుపే ముఖ్యమని టిఆర్ఎస్ పార్టీని గద్దె చేయించడమే లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, వారి అనుచరులకు స్వాగతం పలుకుతున్నామని టిఆర్ఎస్ ను ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని అందుకోసం ప్రతి ఒక్క కార్యకర్త కలసి పనిచేయాలని టిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని మాయమాటలే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి, ఖమ్మం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, కిలారు మనోహర్ బాబు, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కొండపెల్లి రాజశేఖర్ రెడ్డి, పాతర్లపాడు ఎంపీటీసీ బొర్రా ప్రసాద్ ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పెంట్యాల అప్పారావు, లక్కిరెడ్డి బాబుల్ రెడ్డి, గోగుల శీను, మందాడ్రాపు శ్రీను కన్నెబోయిన సీతారామయ్య, గడ్డం రామారావు, ఆరూపూరి వెంకటేశ్వర్లు, ఎం నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ ఆర్మీబిచీఫ్‌పై కాల్పులు జరిపిన దోషులను శిక్షించాలి

- బి.ఎస్.పి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ఎం పుల్లయ్య

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



ఉత్తరప్రదేశ్‌లో దిగ్భ్రాంతికర ఘటన చోటు చేసుకుందని భీమ్ ఆర్మీబిచీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌పై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు అని, ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారని, హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారని, ప్రస్తుతం డాక్టర్లు ఆయనకు అత్యవసర చికిత్సను అందిస్తున్నట్లు తెలుస్తోంది పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో భీమ్ ఆర్మీ కార్యకర్త ఇంట్లో ఏర్పాటైన ఓ కార్యక్రమానికి కాన్వాయ్‌లో బయ లుదేరి వెళ్తోన్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోందని అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ కూర్చున్న టయోటా ఫార్చునర్ కారును వెంబడిం చిన దుండగుడు.. వెనుక వైపు నుంచి కాల్పులు జరిపాడు. మొత్తంగా నాలుగు రౌండ్ల పాటు కాల్పులు జరిపినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఘటనలో ఒక బుల్లెట్ ఆయన వీపులో దిగబడింది. మరో బుల్లెట్ పక్కటె ముకలను గాయపరిచింది. కాల్పులు జరిగిన సమయంలో ఫార్చునర్ కారులో ఆజాద్ సోదరుడితో పాటు మొత్తం అయిదుమంది ఉన్నట్లు తెలుస్తోంది. రక్తమోడుతూ కారులోనే కుప్పకూలిన ఆజాద్‌ను హుటాహుటిన సహరాన్‌పూర్ ఆసుపత్రికి తరలించినట్లు డాక్టర్లకు ఆయనకు అత్యవసర వైద్య చికిత్స అందించారని ఒక ప్రకటనలో తెలిపారు.

## న్యూ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ
# సభ్యత్వ నమోదు ప్రారంభం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కేంద్ర సంఘం అధ్యక్ష,కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, మారం జగదీష్ ల ఆదేశాల మేరకు కొత్తగా ఏర్పడిన ద న్యూ కోపరేటివ్ టీఎన్జీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ ఖమ్మం సభ్యత్వ నమోదు ను ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్, కార్యదర్శి ఆర్.వి.ఎస్సాగర్ ఆధ్వర్యంలో హౌసింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరుకొండ చంద్రశేఖర్ రావు సమక్షంలో ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కొత్త సభ్యత్వ నమోదును ప్రారంభించారు.



**పలువురు ఉద్యోగులకు సభ్యత్వం..:** ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ మాట్లాడుతూ జి.ఓ.నెంబర్ 244 ప్రకారం ఏదైతే పాత సొసైటీలో 1686 మంది సభ్యుల నమోదు పూర్తయి ఇండ్ల స్థలాలు కేటాయించిన తర్వాత... అట్టి సొసైటీని వైండప్ చేసి,కొత్తగా సొసైటీని ఫామ్ చేసి మిగిలి ఉన్న ప్లాట్ లను మిగిలిన సభ్యులకు కేటాయించవలసినదిగా ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి అలాగే సదరు పాత సొసైటీ కార్యవర్గం పలు అవినీతి ఆరోపణలు ,కోర్ట్ కేసులు ఎదుర్కొనటంతోపాటు అట్టి సొసైటీ పదవి కాలం ముగియటంతో సొసైటీ కో ఆపరేటివ్ పర్సన్ ఇంచార్జి ఆధ్వర్యంలో నడుస్తున్నందున ఇట్టి సొసైటీ ని ఏర్పాటు చేసినట్టు జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ తెలిపారు. అట్టి సొసైటీలో మిగిలిన ప్లాట్లను కొత్తగా సభ్యులను చేర్చుకుని వారికి కేటాయించాల్సిందిగా జిఓ 244 ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా ఈ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదేకాకుండా ఏదైతే గత సొసైటీలో 90 శాతం ఉద్యోగులు రిటైర్మెంట్ అయ్యారో,ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న 90 శాతం మంది ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు లేనందున.. దానితో పాటుగా కొత్తగా ప్రభుత్వం ద్వారా స్థల సేకరణ చేసి నూతనంగా ఏర్పడిన జిల్లాలతో పాటుగా,పాత జిల్లాలలో కూడా ఎక్కువశాతం ఉద్యోగులు ఇండ్లస్థలాలు లేకుండా ఇబ్బంది పడుతున్నందున ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి ఇంటి స్థలం కేటాయించే విధంగా జిల్లా మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ కేంద్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ మామిళ్ళ రాజేందర్ ,మారం జగదీష్ ల సహకారంతో నూతన జిల్లాలతో పాటు పాత జిల్లాలలో ఎక్కువ సంఖ్యలో ఉద్యోగులు ఉన్నందున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇళ్ల స్థలాలు కేటాయించటానికి కృషి చేస్తామని ఈ సందర్భం గా అఫ్జల్ హసన్ ఆర్ వీ ఎస్ సాగర్ తెలిపారు. పాత హౌజింగ్ సొసైటీలో సభ్యత్వం లేని ఉద్యోగులు,కొత్త సభ్యత్వం ఉండి... ప్లాట్లు అలాట్ కానీ వారందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని నూతన హౌసింగ్ సొసైటీ లో సభ్యత్వం తీసుకోవాలని అఫ్జల్ హసన్ కోరారు.

రాబోయే ఎన్నికల ముందు జిల్లా మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్,మారం జగదీష్‌లు సమస్యను ప్రభుత్వం దృష్టికి వెళ్లి... మిగిలిన ఉద్యోగులందరికి ప్లాట్లు కేటాయించే విధంగా టీఎన్జీవో సంఘం కార్యాచరణ రూపొందించుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను, రాష్ట్ర కార్యదర్శ ప్రసాద్ రావు హౌసింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరు కొండ చంద్ర శేఖర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీర నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. మజీద్,భాగం పవన్ ,మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి,స్వప్న,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా ,కార్యదర్శి కట్టా నవీన్ రురల్ కల్లూరు యూనిట్ ల అధ్యక్షులు వెంకటరెడ్డి .వజీరుద్దీన్ ,సవర్జన్ పాల్ ,భాస్కర్ ,బుద్ధా రామకృష్ణ ,వై శ్రీనివాసరావు ,పురుషోత్తం రెడ్డి ,జిల్లా బాద్యులు,అన్ని యూనిట్ల,ఫోరమ్ ల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభ చరిత్రలో నిలవాలి

- పొంగులేటి ఆహ్వానం, భట్టి పాదయాత్ర ముగింపులో భాగస్వాములమవ్వాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత వడ్డెబోయిన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నడిబొడ్డున ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త నడుంబిగించి పని చేయాలని, బహిరంగ సభ విజయవంతానికి శాయశక్తుల కృషి చేయాలని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కార్పొరేటర్, 25వ డివిజన్ నాయకుడు వడ్డెబోయిన నరసింహారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించే కార్యక్రమంతో పాటు సీఎల్పీ నేత మల్లు పట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సందర్భాన్ని పురస్కరించుకొని ఖమ్మం నడిబొడ్డున వంద ఎకరాల విస్తీర్ణం లో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభ తలపెట్టిన నేపథ్యంలో ఆ సభ విజయవంతానికి బుధవారం 25వ డివిజన్ అద్దంకి వారి వీధిలో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వడ్డేబోయిన నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలు పాల్గొనే ఈ భారీ బహిరంగ సభలో 25వ డివిజన్ నుంచి అందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుందని వివరిం చారు. ఈ బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ నాయకులు గొలిశెట్టి నాగేశ్వరావు, గొల్ల మురళి ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రముఖులు చంద్రశేఖర్, ఉపేందర్ రెడ్డి, వెంకట్ నారాయణ, మారగాని వెంకన్న, డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు దాసరి పూర్ణ, రాధాకృష్ణ కమిషన్ ఎస్సీ సెల్ నాయకులు నాగభూషణం, వెంకన్న, గురుమూర్తి, మైనార్టీ సెల్ నాయకులు ఖాజా, మహమ్మద్ జానీ, డివిజన్ పబ్లిసిటీ కన్వీనర్ అనిశెట్టి గిరిబాబు, వడ్డే బోయిన రామేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మారగాని పూర్ణ, వెంకట్, మరియదాస్, కృష్ణ, బండారు శీను, కృష్ణమూర్తి, పి.రాము, ప్రసాద్ పాల్గొన్నారు.





## ఖమ్మంలో జరిగే భట్టి ముగింపు సభకు
# భారీగా తరలి వెళ్ళాలి

- మధిరలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ
- ర్యాలీని జెండా ఓటు ప్రారంభించిన మల్లు నందిని
- ర్యాలీలో పాల్గొన్న యువనేత సూర్య విక్రమ్ ఆదిత్య

కెరటం న్యూస్, ప్రత్యేక ప్రతినిధి

ఖమ్మంలో జులై 2న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని కోరారు. గురువారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మధిర పట్టణంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భట్టి విక్రమార్క కుమారుడు మల్లు విక్రమాదిత్య పాల్గొని యూత్ కాంగ్రెస్లో ఉత్సాహాన్ని నింపారు మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసిన మోటార్ సైకిల్ ర్యాలీని అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అంబేద్కర్ సెంటర్, నందిగామ క్రాస్ రోడ్డు, రాయపట్నం సెంటర్, మెయిన్ రోడ్, రైల్వే ఓవర్ బ్రిడ్జి, వైయస్సార్ చౌరస్తా, ఆర్వీ కాంప్లెక్స్ మీదుగా జిలుగుమాడు వరకు కొనసాగింది.

## తొలి ఏకాదశి అందరి జీవితాల్లో ఆనందాన్ని, ఆరోగ్యాన్ని అందించాలి

- క్యాంపు కార్యాలయంలో పేలాల పిండి ప్రసాదాన్ని పంపిణీ చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య

వనం నాగయ్య, కెరటం న్యూస్

హిందూ సంప్రదాయంలో మొట్టమొదటి పండగ తొలి ఏకాదశి అందరి జీవితాల్లో ఆనందాన్ని ఆరోగ్యాన్ని తీసుకురావాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు అన్నారు. తొలి ఏకాదశి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు స్వయంగా క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారందరికీ పేలాల పిండి ప్రసాదాన్ని పంపిణీ చేసి తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. జన్మనిచ్చిన పూర్వికులను ఈరోజు గుర్తు చేసుకుంటూ, పితృదేవతలకు ఎంతో ఇష్టమైనటువంటి పేలాల పిండి ప్రసాదాన్ని అందించి వారిని గుర్తు చేసుకునే గొప్ప సాంప్రదాయ పండగ తొలి ఏకాదశి అని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గారు తెలిపి పండగ శుభాకాంక్షలు తెలిపారు.








## బోనకల్‌లో ఉచిత మెడికల్ క్యాంపు
# విజయవంతం

- ప్రజలకు సేవ చేయటంలో ఉన్న తృప్తి మరే కార్యక్రమంలో ఉండదు
- మాజీ జడ్పిటిసి బానోతు కొండ

వనం నాగయ్య, కెరటం న్యూస్



బోనకల్ మండల కేంద్రంలో కీర్తిశేషులు బానోతు గణేష్ జ్ఞాపకార్థం బోనకల్ గ్రామ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన తానా ఫౌండేషన్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి. ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతమైంది. గురువారం ఉదయం బోనకల్ ఎస్సై సాయికుమార్ ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బోనకల్ గ్రామం మరియు పరిసర ప్రాంతానికి చెందిన సుమారుగా 250 మంది ఈ వైద్య సేవలను వినియోగించుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు మాజీ జడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ.... గతంలో నా కోరిక మేరకు ప్రముఖ వైద్యులు డాక్టర్ నాదెండ్ల కిషోర్ కుమార్ గారు రెండు సంవత్సరాలపాటు ప్రతినెల బోనకల్ మండల వాసులు మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యం అందించి సేవలందించారని, అప్పుడు గ్రామ ప్రజలు ఆ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని అయితే గత మూడు సంవత్సరాలుగా నాదెండ్ల కిషోర్ కుమార్ ఉచిత వైద్య శిబిరం పలు కారణ వల్ల ఆగిపోవడం జరిగిందని, అందుకు కారణంగానే స్థానిక ఎర్నెస్ట్ పాల్ గారితో మాట్లాడి తన ఫౌండేషన్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి సహకారంతో మరల బోనకల్ గ్రామ ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో మా నాన్నగారి జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎంతో ఖరీదైన వైద్య పరీక్షలు సైతం ఉచితంగా నిర్వహించి వారికి తగు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గతంలో కోవిడ్ సమయంలో గ్రామ ప్రజలకు అనేక సేవలు చేయడం జరిగిందని కరోనా పాజిటివ్ వచ్చిన ప్రతి ఒక్కరికి కరోనా తగ్గేవరకు వారికి మూడు పూటలా ఉచిత భోజన సదుపాయంతో పాటు చేయడం జరిగిందని ఈ సేవా కార్యక్రమం 100 రోజులపాటు కొనసాగిందని ఆయన గుర్తు చేశారు. అనునిత్యం ప్రజలకు సేవ చేయడంలో ఉన్న తృప్తి మరే కార్యక్రమంలో ఉండదని కొండ తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టర్ సంజీవరావు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ప్రసాద్ మరియు ఎర్నెస్ట్ పాల్, సహకార సంఘం చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, సిపిఎం పార్టీ నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీను, బిజెపి నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, గంగుల నాగయ్య మరియు మోర్ల మహేశ్వరరావు, యార్లగడ్డ చిన్న నరసింహ, భూక్యా సైదా, టేకులపల్లి సాంబయ్య, గుగులోతు శ్రీను, మోర్ల నరసింహారావు, రావుట్ల హరి, గంగుల పుల్లయ్య, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెంలో కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ

- జూలై 2న జరిగే కాంగ్రెస్ సభను జయప్రదం చేయాలని ర్యాలీ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లు సూర్య విక్రమాదిత్య
- ర్యాలీలో భాగంగా గాంధీజీ, అంబేద్కర్, వైఎస్సార్, శీలం సిద్ధారెడ్డి విగ్రహాలకు నివాళులు
- గ్రామగ్రామాన యువత బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో కాంగ్రెస్ నినాదాలు
- గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన విక్రమాదిత్య

కెరటం న్యూస్, ప్రత్యేక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభ జూలై 2 ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఖమ్మంలో జరుగు తెలంగాణ జన గర్జన సభను జయప్రదం చేయాలని ఎర్రుపాలెం మండలంలో రామన్నపాడు గ్రామం నుండి ములుగుమాడు, సఖినవీడు,తక్కెళ్ళపాడు, మీనవోలు, ఎర్రుపాలెం, పెద్దగోపవరం గ్రామాల మీదుగా బనిగండ్లపాడు గ్రామం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేశారు ఈ బైక్ ర్యాలీకి ముఖ్య అతిథిగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు... అనంతరం బనిగండ్లపాడు గ్రామంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో సూర్య విక్రమాదిత్య గారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పరి గ్రామం నుండి భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఎండనకా, వాననక తన ఆరోగ్యం సైతం లెక్కచేయకుండా వడదెబ్బ తగిలిన తన యాత్రను తెలంగాణ ప్రజల కోసం ఆపకుండా ఖమ్మం లో పాదయాత్ర పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరిగే పాదయాత్ర ముగింపు బహిరంగ సభలో రాహుల్ గాంధీ గారు ముఖ్య అతిథిగా పాల్గొంటారు అలాగే ఈ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని తెలిపారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,అయిలూరి వేంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, టిపిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బండారు నరసింహ రావు,శీలం శ్రీనివాస్ రెడ్డి,అనుమోలు కృష్ణారావు, యెన్నం పిచ్చిరెడ్డి,బెజ్జం శ్రీకాంత్, ఎస్.కే బాషా, అరవింద్ రెడ్డి, అన్ని గ్రామాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు అభిమానులు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### సాయి చంద్‌కు తాతా మధు

# కన్నీటి నివాళులు

- ఉద్యమ గాయకుడి మృతి పట్ల కన్నీటి పర్యంతం అయిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్..
- ప్రజలను ఉర్రూతలూగించిన గాయకుడని కొనియాడిన ఎమ్మెల్సీ
- చిన్నతనంలోనే మరణించడం బాధాకరమని భావోద్వేగం
- ఖమ్మం బీఆర్ఎస్ భవన్‌లో సాయిచంద్‌కు పలువురి ఘన నివాళులు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ ప్రజలను తన పాటలతో ఉర్రూతలూగించిన సాయిచంద్ పాటల గని అని, అతని మరణం తీరనిలోటని ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయం లో కళాకారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా సాయిచంద్ కు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు మాట్లాడుతూ.. గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్, గాయకుడు సాయిచంద్ చిన్నతనం లోనే మృతిచెందడం పార్టీకి తీరని లోటన్నారు. 38 ఏళ్లలోనే గుండెపోటుతో మరణించడం విషాదకరమన్నారు. తనకు, సాయిచంద్ కు అత్యంత సాన్నిహిత్యం ఉందన్నారు. అనేకసం దర్భాల్లో తనతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాల గురించి వివరించే అనేక పాటలు పాడాలని ఉందని, ప్రజల్లో ఇంకా చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని అనేవాడని తెలిపారు. వేదికల మీద ప్రసంగించడంకంటే తన పాటలతో ప్రజలను, నాయకులను మంత్ర ముగ్ధుడిని చేసేవాడని వెల్లడించారు. సీఎం కేసీఆర్ సైతం ఆయన పాటలను ఎంతో ఆసక్తిగా వినేవాడని, అనేక సందర్భాల్లో సాయిచంద్ ను పొగిడాడని గుర్తుచేశారు. ఈ సందర్భంగా సాయిచంద్ ను గుర్తుచేసుకుంటూ తాతా మధుసూదన్ గారు ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కొండబాల కోటేశ్వరరావు, నల్లమల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ కమర్తపు మురళి, చింతనిప్పు కృష్ణ చైతన్య, ఉద్యమకారులు,



కళాకారులు పాల్గొన్నారు. కళాకారులు సైతం సాయిచంద్ పాడిన పాటలు పాడి ఘనంగా నివాళులర్పించారు.



# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

- లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో మంత్రి పువ్వాడ ప్రత్యేక పూజలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా ప్రధాన ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా ప్రధాన ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం(గుట్ట)లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ తాత్వికులకు మంత్రి పువ్వాడ సాష్టాంగ నమస్కారాలు చేసి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయం కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్చకులకు నూతన సంప్రదాయ వస్త్రాలకు బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోలి వెంకటేశ్వర్లు(చిన్న), కార్పొరేటర్ బుడిగం శ్రీను, పొన్నం వెంకటేశ్వర్లు, వీరయ్యా, చంద్రకాంత్, రోహిత్, చిన్ని మధు తదితరులు ఉన్నారు.





# బాధిత కుటుంబాలకు రూ.10వేల ఆర్థిక సాయం

నేలకొండపల్లి: నేలకొండపల్లి మండలంలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయమ్మ గురువారం విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బాధిత కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని నేలకొండపల్లి, సదాశివపురం, అనాసాగరం, ఆరేగూడెం, కోనాయిగూడెం, కోరట్లగూడెం, అమ్మగూడెం, రాజేశ్వరపురం, మోటాపురం, శంకరగిరితండా, చెన్నారం, మంగ్రాజుపల్లి, బోదులబండ, తిరుమలాపురం, పైనంపల్లి, కొత్తకొత్తూరు, నాచేపల్లి, మంగాపురం తండా గ్రామాలలో పర్యటన కొనసాగించారు. ఆయా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలతో బాధపడుతున్న ప్రతి కుటుంబాన్ని ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆదుకుంటారని ఎవరూ అధైర్యపడవద్దన్నారు. అనంతరం మూటపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బెల్లం పుల్లయ్య మనవడి అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, పార్టీ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నాయకులు నంబూరి సత్యనారాయణ, వజ్జ శ్రీనివాసరావు, గాంధీ పాల్గొన్నారు.

# పెట్టుబడిదారుల ఆస్తులు గణనీయంగా పెరుగుతున్నాయి: సీపీఎం

తల్లాడ, కెరటం న్యూస్

పెట్టుబడిదారుల ఆస్తులు గణనీయంగా పెరుగుతున్నాయి పేదవారు నిరుపేదలుగా మారుతున్నారు, ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సుబ్బారావు, తల్లాడ దొడ్డ కృష్ణయ్య భవన్లో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు గురువారం నిర్వహించారు ఈ శిక్షణా తరగతులకు మండల మాజీ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు, పార్టీ కార్యక్రమం నిర్మాణం అనే అంశంపై పొన్నం వెంకటేశ్వరరావు బోధించారు బిజెపి ఆర్థిక విధానాలు ప్రజలపై వాటి ప్రభావం అనే అంశంపై సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సుబ్బారావు బోధించారు. ఒక్క శాతం ఉన్న పెట్టుబడిదారుల వద్ద 73% సంపద ఉందన్నారు, వంద రూపాయల వస్తువును 500 కు మనం కొనుగోలు చేస్తూ పరోక్షంగా పెట్టుబడిదారులకు లాభాలు ఇస్తున్నామన్నారు, ఇందుకు కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలేనన్నారు, పెట్టుబడిదారులకు లాభాలు చేకూరేలా పథకాలు రూపొందిస్తున్నారన్నారు 23 రూపాయల పెట్రోల్ను వంద రూపాయలు పెట్టి కొనాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు, ప్రభుత్వ పథకాలు భూస్వాముల శ్రేయస్సు కోసమేనని ధరణి వల్ల భూస్వాములే లబ్ధి పొందుతున్నారని ఉదాహరణగా చెప్పారు,భారతదేశంలో ఏ ప్రభుత్వం వచ్చినా పెట్టుబడిదారులకే లాభం చేకూరుతుందని రాజ్యాంగంలో మార్పులు రావాలన్నారు, ఇందుకు ఉదాహరణగా చైనా వియత్నాం క్యూబా శ్రామిక వర్గాల ప్రభుత్వాలున్నారు, జవహర్లాల్ నెహ్రూ రష్యా నుండి పెట్టుబడులు తెచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేశారని దాని ఫలితాలనే ప్రస్తుతం మనం జిడిపి 14% పొందటానికి కారణం అన్నారు, అమెరికాలో వరిశ్రమలన్నీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయన్నారు, ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవాలంటే ప్రభుత్వ రంగ సంస్థలు భూతం ఇస్తాయన్నారు విశాఖ ఉక్కు పరిశ్రమ 6000కోట్లతో ఏర్పాటు చేశారని అదేవిధంగా బిఎస్ఎన్ఎల్ భిలాయ్ తదితర ప్రభుత్వ రంగ సంస్థ లునెల కోల్పడం ద్వారా, 69% ఉద్యోగాలు ప్రభుత్వ రంగ సంస్థలలోనే వచ్చాయన్నారు ప్రైవేట్ రంగంలో 29% ఉద్యోగాలు ఉన్నాయన్న మూడు సంవత్సరాల్లో డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి ఎనిమిది లక్షల కోట్ల రూపాయలు ఆదాయం పొందారున్నారు. వర్గ పోరు ద్వారా మానవ అభివృద్ధి సాధ్యమని జనతా ప్రజాస్వామ్య విప్లవం అవసరమన్నారు, సమాజంలో రెండు వర్గాలు ఉంటాయని ఒకటి దోపిడీకి గురయ్యేవారు, దోపిడీ చేసేవారు ఉంటారని దోపిడీకి గురైన వారికి అండగా నిలిచి ఎక్కడైనా శ్రామిక వర్గాల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా శ్రామిక వర్గాల హక్కుల కోసం పోరాటాలు సాగిస్తున్న పార్టీ సిపిఎం పార్టీ అన్నారు, కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాచర్ల భారతి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, మాదినేని రమేష్, సిపిఎం సీనియర్ నాయకులు తాత భాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, కల్లూరు కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య, నన్నేసాహెబ్, సేలం పకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

